# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల బేజారు

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి వలసలు
- స్వరాష్ట్రంలోనే గద్వాల అభివృద్ధి
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన శేషంపల్లి ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాలు బేజారై తున్నాయని, ఈక్రమంలో పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ధరూర్ మండలం గార్లపాడ్‌కు చెందిన బీజేపీ సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ రాఘవేందర్‌రెడ్డి సుమారు 150మంది కార్యకర్తలతో కమలాన్ని వీడి కారెక్కారు. అదే విధంగా గద్వాల మండలం చెనుగోనిపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, దేవేందర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డితోపాటు వందమంది అనుచరులు, గట్టు మండలం బోయలగూడెం, ధరూర్ మండలం కోతులగిద్దకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజా ఆమోదయోగ్యంగా ఉన్నదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి భారీగా వలసలు వస్తున్నారని వివరించారు. పార్టీలో చేరిన కార్యకర్తలు బీఆర్ఎస్ గెలుపులో భాగం పంచుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. పార్టీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. స్వరాష్ట్రంలో గద్వాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఒకరు కులం పేరుతో, మరొకరు మతం పేరుతో ఓట్లు అడగడానికి గ్రామాల్లోకి వస్తున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఈశ్వరయ్య, సురేందర్‌రెడ్డి, కృష్ణయ్య, రఘునాథ్‌రెడ్డి, విక్రమసింహారెడ్డి, గంగన్న, రమేశ్‌నాయుడు, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి..**

మల్దకల్, అక్టోబర్ 61 : ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం, కార్యకర్తలను కాపాడుకోవడంలో బీఆర్ఎస్‌ను మించిన పార్టీ దేశంలోనే లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మల్దకల్ మండలం శేషంపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50మంది మహిళలు, 30 మంది యూత్ సభ్యులు బీఆర్ఎస్లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పాప మొదలుకొని పండు ముసలి వరకు సంక్షేమాన్ని అందించే బీఆర్ఎస్ పార్టీకి అందరూ అండగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేయించది భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటన్న, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రతాప్, ఎంపీటీసీ రాజ్, బీఆర్ఎస్ నాయకులు సీతారాంరెడ్డి, శేషంపల్లి నర్సింహులు, అజయ్, రమేశ్‌రెడ్డి, నరసింహారెడ్డి, నరేందర్, ఆంజనేయులు, గజ్జలన్న, కర్ణ, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**పని చేశాం.. ఓట్లు అడగండి..**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి చేసిన పనులను వివరించి ఓట్లు అభ్యర్థించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వేద పాఠశాలలో మండల స్థాయి కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమై మాట్లాడారు. గ్రామాల్లో రాజకీయాలు సహజమని, ప్రతి కార్యకర్త వాటిని పక్కన పెట్టి బీఆర్ఎస్ గెలుపును బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రకటించిన మ్యానిఫెస్టోలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పించారన్నారు. కార్యకర్తలు ధైర్యంగా వెళ్లి అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యతగా వ్యవహరించాలి

- సమస్యల పరిష్కారానికే ప్రజావాణి
- కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, అక్టోబర్ 16 : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. బాధితుల సమస్యలను అధికారులు పరిష్కరిస్తారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ఐడీవోసీ సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 72 ఫిర్యాదులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపుతామని, వారు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తారని చెప్పారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఒకసారి ఫిర్యాదు చేసిన బాధితుడు మళ్లీ ప్రజావాణికి రావొద్దని, వారి ఫిర్యాదు తమ వద్ద ఉంటుందన్నారు. ప్రతి సమస్యనూ పరిష్కరించే బాధ్యత తనదని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఎస్‌డీసీ సుబ్రమణ్యాం తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ క్రాంతి

**ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్**

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రత్యేక కంట్రోల్ రూం 24/7, టోల్‌ఫ్రీ నంబర్ 1950ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ కంట్రోల్ రూంను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్‌తోపాటు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. సిబ్బంది రిజిస్టర్ ఏర్పాటు చేసుకొని ఫిర్యాదులను అందులో రికార్డ్ చేసేలా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారిని ఆదేశించారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, ఉపాధికల్పన అధికారి ప్రియాంక తదితరులున్నారు.

**మీడియా సెంటర్ పరిశీలన**


ఐడీవోసీ సముదాయంలోని రూం నంబర్ 45లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి పరిశీలించి మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సమాచారశాఖ అధికారిని ఆదేశించారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థుల రాజకీయపార్టీల ప్రకటనల వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానల్స్‌లో వచ్చే వార్తలను రికార్డు చేయాలని చెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్నికల నియమావళిని అతిక్రమించి పోస్టులు పెడితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఆమె వెంట అధికారులు శ్రీనివాసులు, చెన్నమ్మ, కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి తదితరులున్నారు.

# ఆర్డీఎస్ ఆనకట్టకు నీటి విడుదల

అయిజ, అక్టోబర్ 16 : ఆర్డీఎస్, తుమ్మిళ్ల ఆయకట్టు పరిధిలో పంటలు సాగు చేసుకున్న రైతులకు ఊరట కలుగనుంది. టీబీ డ్యాం నుంచి ఆర్డీఎస్ ఆనకట్టకు సోమవారం టీబీ డ్యాం అధికారులు నీటిని విడుదల చేశారు. 10 రోజుల పాటు డ్యాం నుంచి ఆర్డీఎస్ ఆనకట్టకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేయాలని తెలంగాణ జలవనరుల శాఖ ఈఎన్‌సీ మురళీధర్ బీటీ బోర్డుకు ఇండెంట్ పెట్టినట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మొదట మూడు రోజులు 1,500 క్యూసెక్కులు, చివరి ఏడు రోజులు వెయ్యి క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 18 నాటికి ఆర్డీఎస్ ఆనకట్టకు నీరు చేరుకుంటుందని ఈఈ తెలిపారు.

**టీబీ డ్యాంకు స్థిరంగా ఇన్‌ఫ్లో..**

టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో 670 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 9,358 క్యూసెక్కులుగా ఉన్నది. 105.788 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 45.562 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.



టీబీ డ్యాం నుంచి తుంగభద్రానదిలోకి విడుదలవుతున్న నీరు



మహిళలకు అభివాదం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# అద్భుత కట్టడాల సృష్టికర్తలు సగరులు

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- ఘనంగా సగరుల ఆత్మీయ సమ్మేళనం

వనపర్తి,అక్టోబర్ 16: అద్భుత కట్టడాలకు సృష్టికర్తలు సగరులేనని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజపేట గ్రా మ సమీపంలో సోమవారం ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రీలు, సగరుల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. శాస్త్ర విజ్ఞానం పొందిన వారికంటే ముందే సగరులు అద్భుతమైన కట్టడాలను చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్మాణాలు చేశారన్నారు. ప్రతి సామాజిక వర్గంలోని వారు మారుతు న్న కాలానికి అనుగుణంగా వృత్తులు, ఉ పాధులకు మారుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో ఉపాధి కోసం ఇతర కు లాల వారు కూడా నిర్మాణరంగంలోకి అడుగుపెట్టుతున్నారన్నారు. సగర జాతిలోని బిడ్డలు ఉన్నత చదువులు చదివి మీ సామాజిక వర్గానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి సామాజిక వర్గానికి గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తోడ్పాటునందించామన్నారు. రానున్న రోజుల్లో సగర కార్పొరేషన్ ఏర్పాటునకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సాధించుకుందామన్నారు. తమ దృష్టికి వచ్చిన సగరుల సమస్యలన్నీ పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో మెడికల్, వ్యవసాయ, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థులకు చక్కటి అవకాశా లు ఏర్పడాయన్నారు. అంతకుముందు భగీరథ చిత్రపటానికి మంత్రి పూలమా ల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే మంత్రి నిరంజన్‌రెడ్డికి గజమాల తో సగరులు సన్మానించారు. కార్యక్రమంలో సహకార యూనియన్ రాష్ట్ర సభ్యులు మోదాల పురుషోత్తం, సగర సంఘం జి ల్లా అధ్యక్షుడు తిరుపతయ్యసాగర్, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త వం గూరు ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీర్లవిష్ణుసాగర్, సగర సం ఘం నాయకులు ఆర్బీ ఆంజ నేయులు, చిలుక స త్యం, పోతులపల్లి రాజు, మురళీసాగర్, గోవర్ధన్‌సాగర్, పల్లె సత్యనారాయణ, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మంత్రికి సన్మానం

పెద్దమందడి, అక్టోబర్16: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి నిరంజన్‌రెడ్డి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫాం అందుకొని సోమవారం మండలకేంద్రంలోకి రాగా రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి మండలకేంద్రంలో తన నివాసంలో మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మండలం నుంచి మంచి మెజార్టీని అందించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమం లో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్దమందడి పార్టీ అధ్యక్షుడు సేనాపతి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

# బ్రహ్మచారిణీదేవిగా జోగులాంబ

అలంపూర్, అక్టోబర్ 16 : అలంపూర్ క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో సోమవారం గణపతి పూజ, చండీహోమాలు, వారోత్సవ పూజలు, దర్బార్ సేవ, నీరాజన మంత్ర పుష్పములు తదితర పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు జోగుళాంబాదేవి బ్రహ్మచారిణీ మాతగా భక్తులకు దర్శమినచ్చింది. ఒక చేతిలో కమండలం, మరో చేతిలో పుస్తకం, జపమాల, దండం, ధరించి సాధువుగా ఉంటూ దర్శనమిచ్చే ఈ మాతను ఆరాధించడం వల్ల అరిషట్ వర్గాలను జయించవచ్చని అర్చకులు వివరించారు. జీవితంలో ఒడిదొడుకులను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని మాత ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం. ఉత్సవాల సందర్భంగా వందన డ్యాన్స్ అకాడమీ తాడిపత్రి చిన్నారులు నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. పూజల్లో ఆలయ ఈవో పురేందర్‌కుమార్, ఆలయ ధర్మకర్తలు, పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణయ్యనాయుడు, భక్తులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో జములమ్మ..

గద్వాల రూరల్, అక్టోబర్ 16 : నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ అమ్మవారు దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్‌పర్సన్ గాయత్రి, ఈవో పురేందర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నపూర్ణాదేవి అలంకరణలో జములమ్మ